


తీరనికోరిక లూరించావు
తీయని ఆశలు కలిగించావు
హృదయమునంతా మధురతమం బగు
భావప్రపూరిత మొనరించావు ॥తీ॥

ఎప్పటి జన్మపు టీ బంధంబో !
అవిరళ ప్రేమా అనుబంధంబో !
చల్లని కన్నుల వెన్నెల కాంతుల
ఉల్లము నుజ్జ్వల పరిచావు ॥తీ॥

ఇదివర కెన్నడు మదిలో లేని
మదిమును గూరిచి మురిపించావు
కమ్మని కలలో కళకళ లాడే
మోహనమూర్తిని చూపించావు ॥తీ॥

పదిరోజుల ఈ పరిచయమందే
ప్రేమువల్లరుల పెంచావు
అక్షిపద్మముల ఆనందాశ్రువు
ఓ లతకూనకు పోశావు ॥తీ॥

---

మడుపు శేషారావు